# పంచాయతీ పోరులో విజయం సాధించిన సర్పంచులు వీరే

**శెనార్తి మీడియా, మంచిర్యాల:**

మంచిర్యాల నియోజకవర్గంలోని హాజీపూర్, లక్షెట్టిపేట , దండేపల్లి, జన్నారం మండలాల్లో గురువారం నిర్వహించిన రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల రద్దీ కనిపించింది. ప్రతి మండలంలోనూ మహిళల సానుకూల పాల్గొనడం గమనార్హం.

### జన్నారం మండల ఫలితాలు

జన్నారం మండలంలోని 29 జీపీలలో లింగయ్య పల్లి, లోతెర్రె ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 27 జీపీలకు 98 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. మొత్తం 43, 306 ఓట్లలో పోలింగ్ 76.80% నమోదైంది. మండలంలోని 272 వార్డుల్లో 111 ఏకగ్రీవం కాగా 159 వార్డులకు 498 మంది పోటీ పడ్డారు.

**విజయం సాధించిన సర్పంచులు**

లింగయ్యపల్లి–కొత్తపల్లివనిత(కాంగ్రెస్)– ఏకగ్రీవం
లోతెర్రె – బోద శంకర్ (కాంగ్రెస్) – ఏకగ్రీవం
బాదంపల్లి – సామర్ల లక్ష్మీరాజం (బీజేపీ)
బంగారు తండా– భూక్యా నిర్మలాబాయి (కాంగ్రెస్)
చింతలపల్లె – పంజాల సురేశ్ గౌడ్ (స్వతంత్ర)
చింతగూడ – సుతారి సుమలత (బీఆర్ఎస్)
చింతపల్లి – పంజాల సురేష్ గౌడ్ (స్వతంత్ర)
దేవునిగూడ – రాంటింకి రాజేశ్ (స్వతంత్ర)
ధర్మారం – పోత్రం గోదావరి (స్వతంత్ర)
ఇందన్‌పల్లి – గుగులావత్ శంకర్ (బీజేపీ)
జన్నారం – అజ్మీరా కళావతి (కాంగ్రెస్)
కామన్‌పల్లి – పేరం శ్రీనివాస్ (బీఆర్ఎస్)
కవ్వాల్ – సక్రు నాయక్ (కాంగ్రెస్)
కిష్టాపూర్ – వాసాల నరేశ్ (స్వతంత్ర)
కొత్తపేట – చౌహాన్ దినేష్ నాయక్ (కాంగ్రెస్)
కలమడుగు – బొంతల నాగమణి (కాంగ్రెస్)
మహ్మదాబాద్ – రాంటెంకి శంకర్ (బీఆర్ఎస్)
మల్యాల్ – భాగ్యలక్షి (కాంగ్రెస్)
మురిమడుగు – యాదగిరి భారతి (బీఆర్ఎస్)
రాంపూరు – నూతి రామయ్య (స్వతంత్ర)
రేండ్లగూడ – అల్లం మాదవి (కాంగ్రెస్)
రోటిగూడ – పెల్లి గోపాల్ (బీజేపీ)
తొమ్మిదిగుడిసెలపల్లి – కుదిరె వెంకటి (కాంగ్రెస్)
తిమ్మాపూర్ – గుగులావత్ సంగీత (స్వతంత్ర)
వెంకటాపూర్ – సామర్ల లక్ష్మీరాజం (బీజేపీ)
హాస్టల్ తండా – జయశ్రీ (బీఆర్ఎస్)
పొనకల్ – సుష్మ (కాంగ్రెస్)
తపాల్‌పూర్ – ఎం. కవిత (కాంగ్రెస్)
సింగరాయిపేట్ – రజిత (బీఆర్ఎస్)

### హాజీపూర్ మండల ఫలితాలు

హాజీపూర్ మండలంలోని 12 జీపీలలో 39 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. మండలంలో మొత్తం 16,954 ఓటర్లుండగా పోలింగ్ 85.05% నమోదైంది. పురుషులలో 84.40%, మహిళలలో 85.69% మంది ఓటు వేశారు. మండలంలోని 106 వార్డుల్లో 22 ఏకగ్రీవం కాగా 84 వార్డులకు 219 మంది పోటీ పడ్డారు.

**హాజీపూర్ మండలంలో గెలిచిన సర్పంచులు**

గడ్‌పూర్ – గునిగంటి స్వప్న (కాంగ్రెస్)
ర్యాలి – జుగునాక అరుణ (కాంగ్రెస్)
చిన్న గొల్లాపూర్ – జుగునాక రాజేష్ (కాంగ్రెస్)
నాగారం – పెండ్రం మహేశ్వరి (కాంగ్రెస్)
రాపల్లి – మిట్టపల్లి రాంరెడ్డి (కాంగ్రెస్)
కర్ణమామిడి – బొడ్డు భూమయ్య (కాంగ్రెస్)
బుద్దిపల్లి – దుర్గం సంధ్య (కాంగ్రెస్)
హాజీపూర్ – మాధవరపు శ్రీలత (బీఆర్ఎస్)
దొనబండ – బేతు రమాదేవి (బీజేపీ)
టీకానపల్లి – బూర్ల తిరుపతమ్మ (కాంగ్రెస్ రెబల్)
పెద్దంపేట – జాడి వెంకటేష్ (బీఆర్ఎస్)
పడ్తనపల్లి – దొండ యేసయ్య (కాంగ్రెస్)

### లక్షెట్టిపేట మండల ఫలితాలు

లక్షెట్టిపేట మండలంలో 18 జీపీలకు 46 మంది అభ్యర్థులు పోటీ పడ్డారు. మొత్తం 25,227 ఓట్లలో పోలింగ్ 82.34% నమోదైంది. పురుషులలో 81.25%, మహిళలలో 83.36% మంది ఓటు వేశారు. 160 వార్డుల్లో 32 ఏకగ్రీవాలు, 128 వార్డులకు 324 మంది పోటీ చేశారు.

**లక్షెట్టిపేట మండలంలో గెలిచిన సర్పంచులు**

చందారం – ఇస్లావత్ ఉత్తమ్ (కాంగ్రెస్)
దౌడపల్లి – తీర్థాల వెంకటేష్ (కాంగ్రెస్)
హన్మంతుపల్లి – చిందం మల్లేష్ (కాంగ్రెస్)
కొత్త కొమ్ముగూడెం – సందెల సుజాత (కాంగ్రెస్)
రంగపేట్ – ముల్కల్ల రాందాస్ (కాంగ్రెస్)
సూరారం – అన్నవేణి బానేష్ (కాంగ్రెస్)
తిమ్మాపూర్ – ముత్తే శైలజ (కాంగ్రెస్)
అంకత్‌పల్లి – లింగంపల్లి వెంకటేష్ (కాంగ్రెస్)
ఎల్లారం – గొడిసెల రాజేశం (బీఆర్ఎస్)
పాత కొమ్ముగూడెం – దుమ్మని సత్తన్న (కాంగ్రెస్)
జెండా వెంకటాపూర్ – ఎల్తపు సుధాకర్ (బీఆర్ఎస్)
గుల్లకోట – దేవి భీమయ్య (ఇండిపెండెంట్)
మిట్టపల్లి – శాతరాసి బానేష్ (కాంగ్రెస్)
వెంకట్రావుపేట – నలిమెల రాజు (కాంగ్రెస్)
కొత్తూరు – నల్లపు పోచమల్లు రజిత (కాంగ్రెస్ రెబల్)
బలరావుపేట – మండే తిరుమల గణపతి (బీఆర్ఎస్)
పోతపల్లి – నైనాల లక్ష్మీ (బీఆర్ఎస్)

### దండేపల్లి మండల ఫలితాలు

మండలంలోని 31 గ్రామ పంచాయతీలలో కొండాపూర్, కొత్తమామిడిపల్లి, పాతమామిడిపల్లి, ముత్యంపేట జీపీలు ఏకగ్రీవం అయ్యాయి. వందూరుగూడను కొత్త జీపీగా ఏర్పాటు చేయడాన్ని గ్రామస్తులు వ్యతిరేకించడంతో అక్కడ ఎన్నికలు జరగలేదు. మిగతా 24 జీపీలకు 75 మంది సర్పంచ్ అభ్యర్థులు పోటీ పడ్డారు. మొత్తం 34,213 ఓట్లలో పోలింగ్ శాతం 79.98% నమోదైంది.

**విజయం సాధించిన సర్పంచులు**

తాళ్లపేట – కుర్సెంగ కళావతి (స్వతంత్ర)
నాగసముద్రం – నందుర్క సుగుణ (బీజేపీ)
మాకులపేట – బోడకుంట శంకరయ్య (కాంగ్రెస్)
అల్లీపూర్ – కొత్తపెల్లి కళ (స్వతంత్ర)
గుడిరేవు – సంతపురి కళావతి (కాంగ్రెస్)
మాదాపూర్ – చొప్పదండి రాజేశ్ (కాంగ్రెస్)
పెద్దపేట – పెంట సత్తయ్య (స్వతంత్ర)
లక్ష్మీకాంతాపూర్ – చిలుకూరి మహేశ్ (కాంగ్రెస్)
ధర్మారావుపేట – కొత్త ధర్మయ్య (కాంగ్రెస్)
ద్వారక – ఎం. సత్యనారాయణ (కాంగ్రెస్)
కాసిపేట – లక్కాకుల వనిత (కాంగ్రెస్)
నంబాల – గోపి రాజమల్లు (బీజేపీ)
కన్నెపల్లి – చుంచు నగేశ్ (కాంగ్రెస్)
రెబ్బెన్‌పల్లి – కందుల అశోక్ (కాంగ్రెస్)
చెల్కగూడ – ఆత్రం శాంకరి (బీఆర్ఎస్)
కర్ణపేట – అజ్మీరా సుభాష్ (కాంగ్రెస్)
తానిమడుగు – మాలావత్ నందిని (కాంగ్రెస్)
కొర్విచెల్మ – సారల సోనియా (స్వతంత్ర)
నర్సాపూర్ – తీగల రాజన్న (కాంగ్రెస్)
లింగాపూర్ – మగ్గిడి శంకరమ్మ (కాంగ్రెస్)
రాజుగూడ – మార్నేని రాజవ్వ (స్వతంత్ర)
చింతపిల్లి – ఏ. సత్యనారాయణ (స్వతంత్ర)
వెల్గనూర్ – మానస (బీజేపీ)
దండేపల్లి – రాజేశ్వర్ నాయక్ (కాంగ్రెస్)



## ప్రశాంతంగా తొలిదశ జీపీ ఎన్నికల ఓట్ల లెక్కింపు

**శెనార్తి మీడియా, కరీంనగర్** :కరీంనగర్ జిల్లాలో తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ శాంతియుత వాతావరణంలో కొనసాగుతోంది. కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం మొదటి దశ ఎన్నికలు జరుగుతున్న ఐదు (05) మండలాల్లోని పలు ఓట్ల లెక్కింపు కేంద్రాలను గురువారం ప్రత్యక్షంగా సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

**భద్రతా చర్యలు పర్యవేక్షణ:** సీపీ గౌష్ ఆలం ఎన్నికల నిర్వహణకు కేటాయించిన పోలీసు సిబ్బందిని, ఓట్ల కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చూడాలని ఈ సందర్భంగా ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు. ఓట్ల లెక్కింపు జరుగుతున్న ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని, సరిపడా బలగాలను కేటాయించామని సీపీ తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

**నిబంధనల అమలు:**

గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే 05 మండలాల పరిధిలో 163 సెక్షన్ (భారతీయ నాగరిక సురక్ష సంహిత) అమలులో ఉందని సీపీ స్పష్టం చేశారు. ఈ సెక్షన్ ప్రకారం, ఐదు (05) కంటే ఎక్కువ గుమిగూడుట నిషేధం అని తెలిపారు. అంతేకాకుండా, గెలిచిన అభ్యర్థులు విజయోత్సవ ర్యాలీలు నిర్వహించుట పూర్తిగా నిషేధం అని తెలిపారు. ఈ నియమాలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుని, కేసులు నమోదు చేస్తామని సీపీ హెచ్చరించారు. తొలిదశ గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేలా కరీంనగర్ పోలీస్ యంత్రాంగం నిరంతరం పర్యవేక్షిస్తోందని సీపీ గౌష్ ఆలం తెలిపారు.



# ఓటెత్తిన పల్లెలు

## పోలింగ్ కేంద్రాలకు పోటెత్తిన పల్లె ఓటర్లు

- ఉదయం కేంద్రాల వద్ద బారులు తీరిన ఓటర్లు
- నిర్మల్ జిల్లాలో 80. 42శాతం పోలింగ్..
- ఆదిలాబాద్ జిల్లాలో 75.25శాతం పోలింగ్ నమోదు
- పోలింగ్ సరళిని ఎప్పటికప్పుడు పరిశీలించిన ఉన్నతాధికారులు
- సాయంత్రం వెలువడిన ఫలితాలు.. గెలిచిన వారిలో ఆనందం.. ఓడిన వారిలో నిరాశ
- ప్రశాంతంగా ముగిసిన తొలి విడత ఎన్నికలు



**శెనార్తి మీడియా, ఆదిలాబాద్:**

జిల్లాలో తొలి విడత ఎన్నికల ఘట్టం గురువారం ప్రశాంతంగా ముగిసింది. అక్కడక్కడ చిన్న పాటి ఘటనలు మినహా ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోలేదు. ఓ జిల్లాలో ఓటింగ్ శాతం భారీగా నమోదు కాగా మరో జిల్లాలో నామమాత్రంగానే నమోదు కావడం కొంత నిరాశకు గురిచేసింది. ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లు పల్లెలకు రాకపోవడం కారణంగానే ఆశించిన మేర నమోదు కాలేదని తెలుస్తోంది. మరోపక్క పంచాయతీ ఎన్నికలు కావడం.. గ్రామ తొలి పోరున్ని ఎన్నుకునే అవకాశం ఉండటంతో పల్లె వాసులు ఉత్సాహంగా ఓటేసెందుకు పోలింగ్ కేంద్రాలకు తరలి వచ్చారు. మధ్యాహ్నం వరకే సమయం ఉండటంతో ఉదయం 7గంటల నుంచే పోలింగ్ కేంద్రాలకు వరుస కట్టారు. ఓటర్లు 2వేలకు పైగా ఉన్న పంచాయతీల్లో పెద్ద ఎత్తున బారులు తీరారు. దీంతో పల్లెల్లో పండగ వాతావరణం కనిపించింది. ఉన్నతాధికారులు పోలింగ్ కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తూ సిబ్బందికి పలు సూచనలు చేశారు. మరోపక్క ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరగకుండా పోలింగ్ కేంద్రాల వద్ద పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. సమస్యత్మాక కేంద్రాల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయడంతో పాటు పోలీసు బలగాలను రంగంలోకి దింపడంతో సమస్యలు ఉత్పన్నం కాలేదు.

### పోలింగ్ పర్వాలేదు..

పంచాయతీ ఎన్నికలు కావడం.. స్థానికులు అధికసంఖ్యలో ఓటింగ్ లో పాల్గొంటారని ముందుగానే ఆశించారు. పోలింగ్ శాతం కూడా భారీగా పెరుగుతుందని బరిలో ఉన్న ఆశావహులతో పాటు అధికారులు సైతం భావించారు. కానీ వారు ఆశించిన మేర పోలింగ్ శాతం కొంత తగ్గినా 75శాతం పైగా నమోదు కావడం కొంత ఊరట నిచ్చింది. ఆదిలాబాద్ జిల్లాలో పోలింగ్ ముగిసే సమయానికి 75.25 శాతం నమోదైంది. తొలి విడతలో వివిధ మండలాల పరిధిలోని జరిగిన ఎన్నికల్లో 152626మంది ఓటర్లకు గాను 114847మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో పురుషుల ఓటర్లు 75043మందికి గాను 57274మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లలో 77572మందికి గాను 57,274మంది ఓటు వేశారు. ఇతరులు 11మందిలో ముగ్గురు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఫలితంగా జిల్లా వ్యాప్తంగా 75.25 పోలింగ్ శాతం నమోదైంది. ఇక నిర్మల్ జిల్లాలో తొలి విడత ఎన్నికలు జరిగే పంచాయతీల్లో 1,20,639మంది ఓటర్లకు గాను 97,007మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 57519మంది పురుషుల ఓట్లకు గాను 42,564మంది వినియోగించుకున్నారు. మహిళా ఓటర్లు 63,303మందికి గాను 54442 మంది ఓటు వేశారు. ఇతరులు ఇద్దరిలో ఒకరు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### గెలిచిన వారిలో ఆనందం..

పంచాయతీల్లో గెలుపే లక్ష్యంగా బరిలో నిలిచిన అభ్యర్థులు చివరి వరకు సర్వ శక్తులు ఒడ్డారు. ఊరి వాళ్ళను ఆకట్టుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేశారు. ఇందులో కొందరు సఫలీకృతులు కాగా.. మరికొందరికి నిరాశ ఎదురైంది. రాజకీయ పార్టీలతో సంబంధం లేని ఎన్నికలైనప్పటికీ ఆయా పార్టీల మద్దతు తోనే అనేకమంది బరిలో నిలిచారు. ఆయా పార్టీల మద్దతు లేని వారు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో నిలిచారు. కాగా మధ్యాహ్నం ఫలితాలు వెలువడగానే విజయం వరించిన వారిలో సంతోషం వ్యక్తం చేయగా.. ఓడిన వారిలో నిరాశ వ్యక్తమైంది. పల్లెల్లో తొలి సమరం ముగియడంతో ఇక అందరు రెండో విడతపైనే దృష్టి సారిస్తున్నారు.